WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 224 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 9 ఆగస్టు 2025 | వెల : 2-00




## నిర్ణీత ప్రక్రియ ప్రకారమే రక్షణ కొనుగోళ్లు

- అమెరికా నుంచి ఆయుధ కొనుగోళ్ల నిలిపివేత వార్తలపై కేంద్రం క్లారిటీ
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌పై ట్రంప్ ప్రభుత్వం అధిక సుంకాలు
- అమెరికాతో ఆయుధ కొనుగోళ్లు ఆగిపోయాయన్న వార్తలను ఖండించిన కేంద్రం
- వదంతులు అవాస్తవం, కల్పితమన్న రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు

3

## ఎస్ఐఆర్ ఒక వ్యవస్థీకృత చోరీ



- ఇందుకోసం బీజేపీతో ఈసీ కుమ్మక్కయ్యింది
- ఎలక్షన్ కమిషన్‌పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- ఓట్ల దొంగతనం కోసం బీజేపీతో కలిసి ఈసీ కమ్ముక్కు అయ్యింది
- 'మేము ఈసీ చేస్తున్న చోరీని పట్టుకున్నాము
- అది తెలుసు కాబట్టే ఈసీ బిహార్‌లో ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చింది'

పులివెందులలో ఓడిపోతామనే భయంతోనే

## వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్



- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత
- మూఢ్రోజులపాటు జరుగుతున్న దాడులన్నీ వైకాపా వారే చేసుకొని ఆ నెపాన్ని తెదేపాపై వేసి ఉంటారు
- పులివెందులలో వైకాపా నాయకులు ఓడిపోతారనే భయంతోనే ధర్నాలు, పోలీసులను బెదిరించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

విజయవాడ, స్వర్ణసాగరం

వైకాపా నాయకుల దౌర్జన్యాలు, బెదిరింపులు, ఘర్షణలు చూసి తన తండ్రి వైఎస్ వివేకా జయంతికి పులివెందులకు రావాలంటేనే సునీత భయపడుతోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. వరసగా మూఢ్రోజుల పాటు జరుగుతున్న దాడులన్నీ వైకాపా వారే చేసుకొని ఆ నెపాన్ని తెదేపాపై వేసి ఉంటారని సునీత ఆందోళన వ్యక్తం - మిగతా2లో

## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు

- ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హాట్ కామెంట్స్
- కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుంది
- తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర
- చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడు



విజయవాడ, స్వర్ణసాగరం

ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుందని ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అసలు వైసీపీకి, వైఎస్సార్‌కు ఏం సంబంధం అని నిలదీశారు. మహానేత వైసీపీ పేరు పెట్టినంత మాత్రాన ఏమైనా ఆయన వారి సొత్తా.. లేక - మిగతా2లో

# పులివెందులలో గెలుపు సాధించాలి

- ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- 40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామన్న చంద్రబాబు
- కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



విజయవాడ, స్వర్ణసాగరం

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## ఇష్టానుసారం ఏర్పాటు చేసే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలకు కళ్లెం



- హైకోర్టు ఆదేశాలతో చర్యలు
- ఇకపై ఏజెన్సీలకు లైసెన్సు తప్పనిసరి
- హోర్డింగ్‌ల పాలసీకి సవరణలు చేయనున్న ప్రభుత్వం
- హోర్డింగ్‌లు పెట్టే ప్రతి ఏజెన్సీ పుర, నగరపాలక సంస్థల నుంచి విధిగా లైసెన్సులు తీసుకోవాలి.
- అక్రమంగా, అభ్యంతరకరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హోర్డింగ్‌ల తొలగింపునకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

విజయవాడ, స్వర్ణసాగరం

నగరాలు, పట్టణాల్లో అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారం ఏర్పాటవుతున్న హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలకు ప్రభుత్వం కళ్లెం వేయనుంది. లైసెన్సులు తీసుకున్న సంస్థల ఆధ్వర్యంలోనే వాటిని ఏర్పాటు చేసేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా హోర్డింగ్‌లు పెట్టకుండా పాలసీలో పలు సవరణలు చేయనుంది. ఇందుకోసం భాగస్వామ్య పక్షాల(ఏజెన్సీ)తో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలపై హైకోర్టు ఇటీవల అభ్యంతరం తెలిపింది. ఇలా అక్రమంగా ఏర్పాటు చేస్తున్నవాటిపై తీసుకున్న చర్యల గురించి తెలియజేయాలని ఆదేశించింది. దీంతో పురపాలకశాఖ - మిగతా2లో




## మతం దాచి పెళ్లి.. ఇకపై చెల్లదు

- 10ఏళ్ల జైలు శిక్ష- ప్రభుత్వం కీలక నిర్ణయం
- మత మార్పిళ్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- చట్ట వ్యతిరేక మత మార్పిడి 1-5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా
- మతాన్ని దాచిపెట్టి వివాహం 3-10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు

3లో

## ట్రంప్‌కు మరో షాక్

### పుతిన్‌కు మోదీ ఆహ్వానం



- అమెరికా సుంకాల వేళ కీలక చర్చలు
- తాజా పరిణామాలపై ఇరువురు నాయకులు చర్చ
- రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం
- ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిపై సమీక్ష
- 23వ భారత-రష్యా వార్షిక సదస్సుకు హాజరుకావాలని మోదీ ఆహ్వానం
- ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్
- ఉక్రెయిన్‌తో సంబంధాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు విన్నపం

3లో

మూలం - సామాజిక బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఫ్యాన్ గూటికి వర్మ.. నిజమెంత?

కాకినాడ

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆ తరువాత అక్కడ టీడీపీ తరపున నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న వర్మ. తన సీటు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేయడమే కాదు.. దగ్గరుండి పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు వర్మ చేసిన కృషిని ఎవ్వరూ కదనలేరు. ఎందుకంటే పిఠాపురం నియోజకవర్గం వర్మతో అంతలా అనుబంధం కలిగి ఉంటుంది.పిఠాపురానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వర్మ ఒకసారి స్వతంత్ర్య అభ్యర్థిగా మరోసారి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అలాంటి వర్మపై పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు కాకినాడ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన వైసీపీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. కూటమిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తితో వర్మ ఉన్నారని అందుకే పక్కచూపులు చూస్తున్నారని ఆ ప్రచారం సారాంశం.వర్మ టీడీపీకి వీరాభిమాని. చంద్రబాబు, లోకేష్ అంటే ఎంతో ఇష్టం. అలాంటి వర్మ పార్టీ మారడం అనేది ఫేక్ ప్రచారంగా చాలా మంది కొట్టిపారేస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్‌ను గెలిపించడంలో వర్మ పాత్ర లేదని ఎవరూ కాదనలేని నిజం. ఆ తర్వాత కూటమి ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శ ఉంది. ఆయనకు ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి ఇంతవరకు చర్చకు రాలేదు.



జనసేన నాయకులు ఆయనపై విమర్శలు చేయడం వంటి పరిణామాలు జరుగుతున్న ప్రచారం నిజమని నమ్మేవాళ్లు లేకపోలేదు.మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ వైసీపీలో చేరుతున్నారన్న ఆరోపణలు గందరగోళానికి తెరలేపాయి. నిజంగానే వర్మ టీడీపీను వదిలి వైసీపీలో చేరుతున్నారా.. అనే చర్చ కూడా పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు మొత్తం కాకినాడ జిల్లాలో సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో వర్మను కూటమి ప్రభుత్వం ఉపయోగించుకుని కరివేపాకులా తీసేస్తుందని, ఇస్తానన్న ఎమ్మెల్సీ పదవిని కూడా ఇవ్వలేదని, జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు వ్యాఖ్యలు ఇలా వర్మను పూర్తిగా అసంతృప్తిలోకి నెట్టాయని అంటున్నారు. ఈ కారణంతోనే ఆయన టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది.వర్మపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిఠాపురం టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కావాలని ఆయన్ని రాజకీయంగా దెబ్బ తీసేందుకు ఇలాంటి ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. విమర్శలతో ఆగకుండా పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారీగా తరలివచ్చిన వర్మ అభిమానులు, అనుచరులు సోషల్ మీడియా, యూట్యూబ్‌లో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వర్మ టిడిపికి రాజీనామా చేస్తున్నారని, వైసీపీలోకి చేరుతున్నారని వంటి కల్పిత వార్తలను ప్రచారం చేసి, ఆయన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా తప్పుడు వార్తలను ఇటీవల ప్రచారం చేశారు. పిఠాపురం టిడిపి నాయకులు ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో ఆధారం లేని వార్తలను ప్రచారం చేసి, వర్మ వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# వైజాగ్‌లో పేకాట క్వీన్స్

విశాఖపట్టణం

కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలో జూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు




ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసులు రంగంలోకి దిగారు. టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగి అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యుడే ఫిర్యాదు చేయడంతో.. నేరుగా పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలను అరెస్టు చేశారు. అయితే పేకాట ఆడుతూ మహిళలు పట్టుబడడం విశాఖలో మాత్రం సంచలనంగా మారింది.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

విజయవాడ

విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "ఆస్ట్రామ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## ఇష్టానుసారం ఏర్పాటు చేసే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలకు కళ్లెం

-మొదటిపేజీ తరువాయి

అధికారుల్లో చలనం వచ్చింది.

**విచ్చలవిడిగా హోర్డింగ్‌లు**

జీఎస్‌టీ చట్టం అమలులోకి వచ్చాక హోర్డింగ్‌లపై ప్రకటనల పన్ను వసూళ్లు నిలిచిపోయాయి. జీఎస్‌టీ చెల్లించాక మళ్లీ స్థానిక సంస్థలు పన్ను వసూలు చేయడంపై హోర్డింగ్‌లు పెట్టే పలు ఏజెన్సీలు కోర్టుకు వెళ్లాయి. అప్పటి నుంచి పురపాలక, నగరపాలక సంస్థలు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం తదితర నగరాల్లో మాత్రం ఏటా రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు పన్నులు వసూలు చేస్తున్నారు. ఇటీవల కొత్తగా అనేక ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. లైసెన్సులు తీసుకోకుండానే హోర్డింగ్‌లు విచ్చలవిడిగా పెడుతున్నాయి. కొందరికి రాజకీయ అండ ఉండటంతో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అధికారులు వారి జోలికి వెళ్లలేదు.

**కొత్తగా తీసుకుంటున్న చర్యలు ఏమిటంటే :**

ప్రకటనల పాలసీలో పలు సవరణలు చేయనున్నారు.

ఏజెన్సీల నుంచి ఫీజులు వసూలు చేస్తారు.

హోర్డింగ్‌లు పెట్టే ప్రతి ఏజెన్సీ పుర, నగరపాలక సంస్థల నుంచి విధిగా లైసెన్సులు తీసుకోవాలి.

అక్రమంగా, అభ్యంతరకరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హోర్డింగ్‌ల తొలగింపునకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. కమిషనర్లు ఎప్పటికప్పుడు హోర్డింగ్‌లను తనిఖీ చేయాలి.

హైకోర్టు గతంలోనే ప్రశ్నించింది : ' హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటుకు అనుమతిచ్చే విషయంలో నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలు, స్థానిక సంస్థలకు మార్గదర్శనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా విధానాన్ని రూపొందించిందా? వర్షం, బలమైన గాలులు వీచినప్పుడు వాటి వల్ల ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందులో పొందుపరిచారా? రాష్ట్రంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఎన్ని? అనధికారికంగా ఏర్పాటు చేసినవెన్ని, ఇలాంటి వాటిపై అందిన ఫిర్యాదులెన్ని, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారు' అని హైకోర్టు గతంలోనే ప్రశ్నించిన సంగతి తెలిసింది. ఈ వివరాలతో నివేదిక ఇవ్వాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ ఉత్తర్వులిచ్చింది. అక్రమంగా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, బ్యానర్లను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారంటూ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి 2018లో హైకోర్టులో పిల్ వేశారు. ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నగరాలు, పట్టణాలు ఉన్నది విచ్చలవిడిగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వాటి వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెల్లడించింది. వీటిని నియంత్రించాలని పేర్కొన్న సంగతి తెలిసిందే.

## పులివెందులలో ఓడిపోతామనే భయంతోనే వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

చేశారని చెప్పారు. దీన్ని బట్టే పులివెందులలో వైకాపా నేతల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. "పులివెందులలో వైకాపా నాయకులు ఓడిపోతారనే భయంతోనే ధర్నాలు, పోలీసులను బెదిరించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మేం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొంటాం. జగన్ రప్పా.. రప్పా అనే వ్యాఖ్యలు, వైకాపా నేతలు మాట్లాడుతున్న అసభ్యకరమైన మాటలు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. సూపర్‌సిక్స్ పథకాలు, ఏడాది నుంచి పులివెందులలో ప్రశాంతతతో ఇక్కడి రెండు స్థానాలు తెదేపా గెలుచుకుంటుంది"అని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు

-మొదటిపేజీ తరువాయి

పేటెంట్ రైటా అని షర్మిలా ప్రశ్నించారు. వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గొప్ప ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం వైఎస్సార్ అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు.ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు. వైఎస్సార్ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి వైఎస్సార్ విగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. వైసీపీకి వైఎస్సార్ విగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. కూటమి ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.

## ఆ ఐదుగురిపైనే భారమంతా

విజయవాడ

వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు సిద్ధమవుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న క్రమంలో.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు. ప్రజల మధ్యకు వెళ్లేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీలో మిగతా నాయకులను క్రియాశీలకం చేస్తున్నారు. అందులో భాగంగా యువతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యవర్గాలను నియమిస్తున్నారు. కూటమి దూకుడుగా ఉన్న నేపథ్యంలో యువ నేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ధీటుగా ఎదుర్కొంటారని ఆలోచన చేస్తున్నారు. అందుకే యువజన విభాగాన్ని మరింత పటిష్టం చేశారు జగన్. యువజన విభాగానికి కొత్తగా ఐదుగురు యువనేతలను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

**కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్లు..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్లు గా అన్నం రెడ్డి అదీప్ రాజు, కారుమూరి సునీల్ కుమార్, పేర్ని కిట్టు, భూమన అభినయ్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నియామకం అయ్యారు. వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలకు బాధ్యులుగా నిర్మించారు. ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.

అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.

కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు.

పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.

భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.

బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/1506



# ఎస్ఐఆర్ ఒక వ్యవస్థీకృత చోరీ

బిహార్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఒక 'సంస్థాగత దొంగతనం'గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. 'పేదల ఓటు హక్కులను హరించే లక్ష్యంతో ఎన్నికల సంఘం, బీజేపీతో బహిరంగంగా కుమ్మక్కు అవుతోంది' అని తీవ్ర ఆరోపణలు చేశారు.
రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానల్‌లో ఈ ఆరోపణలు చేస్తూ ఓ వీడియో పోస్ట్ చేశారు. అందులో 'మేము ఈసీ చేస్తున్న చోరీని పట్టుకున్నాము. అది తెలుసు కాబట్టే ఈసీ బిహార్‌లో ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చింది' అని అన్నారు.
ఎన్నికలను ప్రభావితం చేసేందుకు!
ఎలక్షన్ కమిషన్, బీజేపీలు కలిసి ఎన్నికలను కూడా ప్రభావితం చేసేందుకు కుమ్మక్కు అయ్యాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని వివిధ నియోజక వర్గాల్లో జరిగిన 'ఓట్ల చోరీ'పై కాంగ్రెస్ చేసిన దర్యాప్తు గురించి తన యూట్యూబ్ వీడియోలో వివరించారు. అందులో ఒక ఉదాహరణగా, 2024 లోక్? సభ ఎన్నికలకు సంబంధించి, కర్ణాటకలోని ఒక నియోజకవర్గం డేటాను ఆయన విశ్లేషణ చేశారు.
రాహుల్ గాంధీ ఆ వీడియోలో ఏం చెప్పారంటే?
"కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 5 రకాల అవకతవకలు జరిగాయి. దీనితో లక్షకు పైగా ఓట్లు చోరీకి గురయ్యాయి. ఎలా అంటే?
2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో, మహాదేవపుర సెగ్మెంట్?లో 1,00,250 ఓట్లు చోరీకి గురయ్యాయి. అందులో 11,965 ఓట్లు నకిలీవి. 40,009 మందివి నకిలీ లేదా చెల్లని చిరునామాలు, 10,452 మంది బల్క్ ఓటర్లు లేదా ఒకే చిరునామా కలిగిన ఓటర్లు. 4,132 మంది చెల్లని ఫోటోలు ఉన్న ఓటర్లు. 33,692 మంది ఓటర్లు ఫారమ్? 6ను దుర్వినియోగం చేశారు. మహాదేవపుర లాగానే మన దేశంలో 100కుపైగా అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇలా ఓట్ల చోరీ జరిగి ఉంటుందని నేను నమ్ముతున్నాను. వాస్తవానికి బీజేపీకి 10-15 సీట్లు తక్కువ వచ్చుంటే, మోదీ ప్రధానమంత్రి అయ్యుండేవారు కాదు. ఇండియా కూటమి ప్రభుత్వం వచ్చి ఉండేది.



ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే, మహాదేవపురలో 11,965 మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారు. గుర్?కీరత్? సింగ్ డాంగ్ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 4 వేర్వేరు బూతుల్లో ఓటరుగా ఉన్నాడు.
మహాదేవపురలో చాలా మంది ఓటర్ల ఇంటి నెంబర్? 0. ఇలా చెల్లని చిరునామాలతో 40,009 మంది ఓటర్లు ఉన్నారు.
ఇంటి నంబర్ 35లో ఏకంగా 80 మంది ఓటర్లు ఉన్నారు. ఇలాంటి బల్క్ అడ్రస్?లు ఉన్న ఓటర్లు మహాదేవపురలో 10,452 మంది ఉన్నారు.
ఇక చెల్లని ఫోటోలు ఉన్న ఓటర్లు 4,132 మంది ఉన్నారు.
ఫారమ్ 6 దుర్వినియోగం చేసి ఓటర్లు 33,692 మంది ఉన్నారు. ఇందులో రెండు నెలల్లో రెండు సార్లు నమోదు చేసుకున్న 70 ఏళ్ల మహిళ శకున్? రాణి ఉన్నారు. ఈ విధంగా బీజేపీ, ఈసీ భారతదేశంలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి కుట్ర పన్నుతున్నాయి. దీనికి సంబంధించిన మొత్తం ఆధారాలు ఇక్కడ ఉన్నాయి. మేము కేవలం నకిలీ ఓట్ల చేరికను మాత్రమే పరిశీలించాం. అయితే నిజమైన ఓటర్ల తొలగింపు సంఖ్య, కొత్త ఓటర్ల చేరిక కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.
ప్రస్తుతానికి మేము ఒక రకమైన ఓట్ల చోరీని మాత్రమే గుర్తించగలిగాము. ఇతర పద్ధతులను ఇంకా పరిశీలించలేదు. అయితే ఎలక్షన్ కమిషన్ చేస్తున్నది రాజద్రోహం. మా సమయం వచ్చినప్పుడు, వాళ్లను కచ్చితంగా పట్టుకుంటాం. ఎవర్నీ విడిచిపెట్టం"

**ఎందుకు జాప్యం చేస్తున్నారు?**

బిహార్‌లో ఎస్ఐఆర్ ముగిసిన తరువాత, ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చమని, లేదా తొలగించమని ఏ రాజకీయ పార్టీ తమను సంప్రదించలేదని ఎలక్షన్ కమిషన్ స్పష్టం చేసింది. అంతేకాదు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు ఎందుకు అభ్యంతరాలు లేవనెత్తడం లేదని ప్రశ్నించింది. "రాహుల్ గాంధీ ఎప్పటిలాగే, ఈసీ ప్రశ్నలకు, బిహార్? ఎన్నికల తరువాతే బదులు ఇస్తారని తెలుస్తోంది" అని ఓ ఎన్నికల అధికారి ఎద్దేవా చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని లోక్?సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించిన నేపథ్యంలో ఈసీ ఈ విధంగా ప్రతిస్పందించింది.

# ట్రంప్‌కు మరో షాక్

న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో షాకిచ్చారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. అమెరికా-భారత్‌ల మధ్య నెలకొన్న టారిఫ్‌ల వివాదంతో రష్యాతో వాణిజ్య సంబంధాలకే మోదీ జై కొట్టారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌క స్వయంగా ఫోన్ చేసిన మోదీ.. ఆయనతో సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే భారత్‌కు రావాలని మోదీ ఆహ్వానించారు. 23వ భారత-రష్యా వార్షిక సదస్సుకు హాజరుకావాలని మోదీ ఆహ్వానం పలికారు. మరొకవైపు ఉక్రెయిన్‌లో తాజా పరిస్థితులను మోదీకి వివరించారు పుతిన్. ఉక్రెయిన్‌తో సంబంధాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు విన్నవించారు మోదీ. ఇదే సమయంలో రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రష్యా అధ్యకుడు పుతిన్‌తో ఫలప్రదమైన సంభాషణ జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిపై సమీక్ష జరిపామని తెలిపారు. ఈ ఏడాది చివర్లో పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నానని రాసుకొచ్చారు. ఇప్పటికే బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా, ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇరుదేశాలపై అమెరికా 50 శాతం సుంకాలు విధించటంతో ఇరు దేశాధినేతలు ఏం మాట్లాడుకున్నారన్న దానిపై ఆసక్తి నెలకొంది.

**భారత్‌లో పర్యటించనున్న పుతిన్**

మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ త్వరలో భారత్‌కు రానున్నారు. ఈ ఏడాది చివర్లో ఆయన పర్యటన ఉండనుందని, దీనికి సంబంధించిన తేదీల ఖరారుపై కసరత్తు చేస్తున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్ వెల్లడించారు. రష్యా పర్యటనలో ఉన్న దోభాల్, గురువారం రష్యా భద్రతామండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో సమావేశమైన అనంతరం ఈ ప్రకటన చేశారు. మరోవైపు అధ్యక్షుడు పుతిన్‌తోనూ డోభాల్ సమావేశమయ్యారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్?పై 25శాతం విధించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్. అనంతరం ఇటీవల దీనిని మరో 25శాతం టారిఫ్?లను పెంచారు. వాణిజ్య చర్చలు కొనసాగుతుండగానే మొత్తంగా భారత్? దిగుమతులపై అమెరికా 50శాతం సుంకాలు విధించింది. మొదట విధించిన సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా, అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. కాగా, అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ తేల్చి చెప్పారు. ఎంత మూల్యమైనా చెల్లించేందుకు తాను సిద్ధమేనని స్పష్టం చేశారు.



**అమెరికా ఆయుధాల కొనుగోలుకు భారత్ విముఖత**

అగ్రరాజ్యం నుంచి కొత్త ఆయుధాలను, వైమానిక విమానాలను కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ క్రమంలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తన అమెరికా పర్యటన రద్దు చేసుకున్నారు. ట్రంప్ భారత్‌పై విధించిన భారీ సుంకాలతో డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా పాలనలో అమెరికా, భారత్ మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయిభారత్ మిత్రదేశమే అయినా అమెరికాతో వాణిజ్యం అనుకున్నంత సంతృప్తిగా జరగడం లేదని.. పైగా రష్యాతో చమురు కొనుగోళ్లు జరుపుతోందంటూ ట్రంప్ గతంలో 25 శాతం టారిఫ్ విధించారు. ఆపై అగష్టు 6వ తేదీన.. తాను చెప్పినా వినలేదంటూ మరో 25 శాతం సుంకాలు ప్రకటించారు. అమెరికాతో వాణిజ్యం జరిపే దేశాల్లో భారత్‌పై విధించిన సుంకమే హయ్యెస్ట్. దీంతో.. ట్రంప్ నిర్ణయాన్ని భారత్ అన్యాయంగా పేర్కొంది. అమెరికా, ఐరోపా దేశాలు తమ దేశాలకు అనుగుణంగా రష్యాతో వాణిజ్యం చేస్తుండడాన్ని ప్రముఖంగా లేవనెత్తింది కూడా. అయితే భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండబోవని ట్రంప్ తాజాగా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ టారిఫ్ వార్‌పై తాము కూడా తగ్గేదే లేదని భారత్ సంకేతాలిచ్చింది. రష్యాతో చమురు ఒప్పందాలు ఆగేది లేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. అదే సమయంలో.. రాజీ పడేది లేదని, సుంకాలతో భారీ మూల్యం చెల్లించేందుకైనా సిద్ధమని భారత ప్రధాని మోదీ ప్రకటించారు. అమెరికా సుంకాలపై అటు రష్యా, ఇటు అనూహ్యంగా చైనా భారత్‌కు మద్ధతుగా నిలిచాయి. ఈ క్రమంలో.. భారత ప్రధాని మోదీ త్వరలో చైనాలో పర్యటిస్తుండగా, రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనకు వస్తుండడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. ప్రత్యేకంగా పుతిన్‌కు ఫోన్ చేసి మోదీ ఆహ్వానించి ట్రంప్‌కు ఊహించని షాకిచ్చారు మోదీ.

# మోదీ దెబ్బ.. ఇది ట్రంప్ రాయబారమా?

అమెరికా విషయంలో ఏదైతే అది అయ్యిందనే నిర్ణయానికొచ్చింది భారత్. ఇప్పటిరకూ అమెరికాతో సంబంధాలపై ఆచితూచి అడుగులేసిన భారత్.. ఇప్పుడు ఒక అడుగు ముందుకేసి రష్యాతో వాణిజ్య ఒప్పందానికే ఓకే చెప్పింది. గత కొంతకాలంగా ట్రంప్ విధించే సుంకాలపై సహనంగా ఉన్న భారత్.. అమెరికా ఆయుధాల కొనుగోలుకు తాత్కాలికంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. 'రోజూ భయపడుతూ కూర్చుంటే ట్రంప్ ఏదొక నిర్ణయంతో ఇరకాటంలో పెడుతూనే ఉంటారని నిర్ణయానికి ముగింపు పలకాలనే ఉద్దేశంతో భారత్.. ఎట్టకేలకు స్పందించింది. ఎంత సుంకాన్ని అయినా భరిస్తామని, అయితే రష్యాతో వాణిజ్య ఒప్పందం విషయంలో రాజీ పడేది లేదనే సంకేతాలు పంపింది. ఇప్పటివరకూ అమెరికాను మిత్రదేశంగా భావించిన భారత్.. ఉపయోగం లేని మిత్రత్వం అవసరం లేదనే విషయాన్ని యూఎస్‌కు అర్థమయ్యేలా చెప్పేసింది. తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు తాము లొంగమనే విషయాన్ని తేటతెల్లం చేసింది. అమెరికా-భారత్‌ల మిత్రత్వం దాదాపు చెడిందనే సంకేతాల నడుమ ఇజ్రాయిల్ రంగంలోకి దిగింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతాన్యాహూ భారత్ పర్యటనకు రాబోతున్నట్లు తెలుస్తోంది. భారత పర్యటనలో నెతాన్యాహూ మోదీని కలిసి ఓ సలహా ఇవ్వనున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి ఆ సలహా ఏమిటనేది పక్కన పెడితే.. డొనాల్డ్ ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడైన నెతాన్యాహూ భారత్‌కు ఎందుకు రానున్నారనే చర్చ నడుస్తోంది. ఇది అమెరికా ఆడుతున్న డ్రామాగా ఉందని మరొక వాదన వినిపిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను తాత్కాలికంగా పక్కన పెట్టిన భారత్‌ను ఒప్పించేందుకు నెతాన్యాహూను ట్రంప్ రాయబారిగా పంపడానికి సిద్ధమయ్యారనే వాదన తెరపైకి వచ్చింది. ప్రత్యేకంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసి మోదీ మాట్లాడటం, అమెరికా ఆయుధాలను, వైమానిక క్షిపణులకు కొనుగోలుపై భారత్ విముఖత వ్యక్తం చేసిన తరుణంలో నెతాన్యాహూ ఆ దిశగానే మోదీతో మాట్లాడేందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా అనేది భారత్‌కు అతిపెద్ద మార్కెట్ అనే అంశం అందరికి తెలిసిందే. ఆటువంటి తరుణంలో కూడా భారత్.. అమెరికాతో రాజీ పడేందుకు సిద్ధంగా లేకపోవడంతో నెతాన్యాహూను ట్రంప్ రంగంలోకి దింపే ఆలోచన కూడా చేసి ఉండొచ్చు. ట్రంప్ అందితే జుట్టు, అందకపోతే కాళ్లు పట్టుకుంటారనే విమర్శ కూడా ఆయనపై ఉంది. అగ్రరాజ్యం అమెరికా అనేది మినహాయిస్తే ఇక్కడ ట్రంప్ గొప్పతనం ఏమీ లేదు. తాము చెప్పినట్లు 'ఆడాలని' ట్రంప్ అనుకుంటూ ఉంటారని, అది అన్ని దేశాలతో కుదరదనే విషయం భారత్ చెప్పకనే చెప్పేసింది.. ఇప్పుడు భారత్, రష్యా, చైనాల మైత్రితో అమెరికాకు గుండెల్లో రాయి పడినట్లే ఉంది. మూడు అగ్రదేశాలు ఏకం అవుతున్న తరుణంలో డొనాల్డ్ ట్రంప్‌ను కాస్త ఇరకాటంలో పడేసినట్లే ఉంది. ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకంగా ఉండే చైనా కూడా, ఇప్పుడు ట్రంప్ బెదిరింపులను తట్టుకోలేకపోతోంది. మన మంచిని కోరలేని శత్రువుకు అంగుళం చోటిస్తే మొత్తం ఆక్రమిస్తారంటూ ట్రంప్ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టింది.

## మతం దాచి పెళ్లి.. ఇకపై చెల్లదు

మత మార్పిడిలపై హరియాణా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మతాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు హరియాణా చట్టవ్యతిరేక మతమార్పిళ్ల నిరోధక చట్టం 2022ను పాటించాలని జిల్లా కలెక్టర్లకు, పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం ప్రకారం మతాన్ని దాచి చేసుకున్న పెళ్లి చెల్లదు. ఇంకా చట్టరీత్యా విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీంతో పాటు వివాహం కోసం జరిగే మతమార్పిడిని ఈ చట్టం నిరోధిస్తుంది. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే జరిమానాతో పాటు శిక్షలు విధిస్తారు. అవేంటంటే
చట్ట వ్యతిరేక మత మార్పిడి 1-5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా
మతాన్ని దాచిపెట్టి వివాహం 3-10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు.
ఎస్?సీ, ఎస్టీకి చెందిన మైనర్? లేదా ఇతర వ్యక్తులను మతం మారిస్తే 4-10 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ.3 లక్షల జరిమానా
సామూహిక మత మార్పిడి (ఇద్దరికి మించితే) 5-10ఏళ్ల జైలుశిక్ష, సుమారు రూ.4 లక్షల జరిమానా
చట్ట వ్యతిరేక మత మార్పిడి ద్వారా జన్మించే శిశువును చట్టబద్ధంగానే పరిగణిస్తారు. అయితే, పిల్లల వారసత్వ హక్కులు మాత్రం మతం ఆధారంగా కాకుండా సాధారణ వారసత్వ హక్కులు వర్తిస్తాయి.
చట్టం ప్రకారం మత మార్పిడి ఎలా?
మతం మారాలని భావిస్తున్న వ్యక్తి మొదటగా డిప్యూటీ కమిషనర్? ఎదుట సంబంధిత డిక్లరేషన్? ఫారమ్?ను నింపాలి. ఒకవేళ మతం మారే వ్యక్తి మైనర్? అయితే, వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఫారమ్? బీ నింపాలి. మత పెద్దలు, నిర్వాహకుల సమక్షంలో మార్పిడి జరుగుతుంటే అందుకు సంబంధించిన వివరాలను ముందుగానే ఫారమ్? సీ ద్వారా అందించాలి. ఆ తర్వాత వీటిని పరిశీలించి డిప్యూటీ కమిషనర్? నోటీసులు జారీ చేస్తారు.

**మత మార్పిడిని ఎలా ఆపాలి?**

నోటీసులు జారీ చేసిన తర్వాత ఎవరైనా 30 రోజుల లోపు డిప్యూటీ కమిషనర్?కు అభ్యంతరాలు తెలపాలి. గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తారు. మత మార్పిడి బలవంతంగా, మోసపూరితంగా జరిగినట్లు తేలితే దీనిని రద్దు చేస్తారు. అయితే, ఎవరి మత స్వేచ్ఛను అడ్డుకోమని ప్రభుత్వ ఉద్దేశం కాదని, దీని పేరిట చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడమేనని తెలిపింది.

## నిర్ణీత ప్రక్రియ ప్రకారమే రక్షణ కొనుగోళ్లు



అమెరికా నుంచి ఆయుధాల కొనుగోలుకు సంబంధించిన చర్చలను భారత్ నిలిపివేసిందంటూ ప్రచారంలో ఉన్న వార్తలను రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తీవ్రంగా ఖండించాయి. ఆ వార్తలు పూర్తిగా అవాస్తవమని, కల్పితమని స్పష్టం చేశాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వదంతులు తెరపైకి రావడం గమనార్హం. ఈ సున్నితమైన అంశంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, రక్షణ శాఖ వర్గాలు ఈ పుకార్లను తోసిపుచ్చాయి. "అమెరికాతో రక్షణ కొనుగోళ్లకు సంబంధించిన చర్చలను భారత్ నిలిపివేసిందంటూ వస్తున్న వార్తలు అవాస్తవం, కల్పితం. నిర్దేశిత నిబంధనల ప్రకారమే వివిధ కొనుగోళ్ల ప్రక్రియలు ముందుకు సాగుతున్నాయని స్పష్టం చేస్తున్నాం" అని ఓ అధికారి తెలిపారు. కొన్ని కీలక ఒప్పందాల ప్రకటన కోసం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్ వెళ్లాల్సి ఉండగా, ఆ పర్యటన రద్దయిందని వచ్చిన వార్తల్లో కూడా నిజం లేదని తేల్చిచెప్పాయి. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి చేసుకుంటోందన్న కారణంతో, ఉక్రెయిన్‌పై దాడికి పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆరోపిస్తూ ఆగస్టు 6న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత ఎగుమతులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ పరిణామంతో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయని విశ్లేషకులు భావిస్తున్న తరుణంలో ఈ వదంతులు వ్యాపించాయి.

## అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇష్యూ.. సీజేఐ గవాయ్ లేఖతో ఆదేశాలను వెనక్కు తీసుకున్న సుప్రీంకోర్టు

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్?కు క్రిమినల్ కేసులు అప్పగించవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై జస్టిస్ జేబీ పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఓ లేఖ రాశారు. అందులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ విషయంలో ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరారు. దీనితో ఆగస్టు 4న తాము ఇచ్చిన ఆదేశాల్లోని 2 పేరాలను సర్వోన్నత న్యాయస్థానం తొలగించింది. దీనిపై జస్టిస్ పార్దివాలా, "దేశ ప్రజల మనస్సుల్లో మన న్యాయవ్యవస్థ గౌరవం ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా ఆగస్టు 4న మేము ఉత్తర్వులు ఇచ్చాం. ఇది మన న్యాయవ్యవస్థపై విశ్వాసం బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అయితే సీజేఐ రాతపూర్వకంగా అభ్యర్ధన చేసినందున, ఆయనపై గౌరవంతో, మేము ఆగస్టు 4న ఇచ్చిన ఆదేశాల్లోంచి వరుసగా 25, 26 పేరాలను తొలగిస్తున్నాము. అయితే మేము ఈ పేరాగ్రాఫ్?లను తొలగిస్తున్నప్పటికీ, వీటిని పరిశీలించే బాధ్యతను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వదిలేస్తున్నాం. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రోస్టర్ నిర్ణయించే అధికారం ఉంటుందని మేము అంగీకరిస్తున్నాం. మేము జారీ చేసిన ఆదేశాలు కూడా హైకోర్టు పారిపాలనాధికారంలో ఎలాంటి జోక్యం చేసుకోలేదని మేము స్పష్టం చేస్తున్నాం. అయితే సంస్థాగతంగా చట్ట పాలనను ప్రభావితం చేసే పరిస్థితిలు ఏర్పడినప్పుడు కచ్చితంగా సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంటుంది." అని అన్నారు.
జస్టిస్ ఆర్.మహదేవన్ దీనిపై స్పందిస్తూ, "ఆ ఆదేశాలు న్యాయమూర్తి తప్పు లేదా పొరపాటుకు సంబంధించిన విషయం కాదు. అవి న్యాయవ్యవస్థపై గౌరవం, విశ్వాసాన్ని కాపాడే దృక్పథంతో జారీ చేసిన ఆదేశాలు" అని స్పష్టం చేశారు. "ఈ దేశంలో ప్రజలు న్యాయం కోసం వివిధ న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు. అందులో 90 శాతం మంది కేవలం హైకోర్టుల వరకు మాత్రమే రాగలుగుతారు. కేవలం 10 శాతం మంది మాత్రమే న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వస్తారు. అందుకే న్యాయవ్యవస్థ చట్టానికి అనుగుణంగా పనిచేయాలని, అసంబద్ధమైన, అహేతుకమైన ఆదేశాలు ఇవ్వరాదని ఆశిస్తుంటారు. కనుక సంస్థాగత విశ్వసనీయతను కాపాడుకోవడం హైకోర్టు బాధ్యత. ఒకవేళ కోర్టులో న్యాయపాలన సరిగ్గా కొనసాగించకపోతే లేదా న్యాయాన్ని రక్షించకపోతే, అది మన దేశ న్యాయ వ్యవస్థకే ఇబ్బంది ఏర్పడుతుంది" అని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

# వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం





కార్యక్రమంలో సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి

**కాణిపాకం ,ఆగస్టు 8 స్వర్ణ సాగరం :**

వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి వారి ఆలయం నందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం జరిగింది, తరువాత స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నకుటోత్సవం నిర్వహించి భక్తులకు అన్నదానం వితరణ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా శ్రీ వరదరాజు స్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు నిర్వహించారు , ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి కుటుంబ సభ్యులు, సూపర్డెంట్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

# పదహాడేళ్ళ శ్రీసిటీ ప్రగతి ప్రస్థానం







**- 45 వేల కోట్ల పెట్టుబడులు, 31 దేశాలకు చెందిన 240ం పరిశ్రమలతో సుస్థిర అభివృద్ధి**

**శ్రీ సిటీ స్వర్ణ సాగరం ఆగస్టు 08**

భారతదేశ పారిశ్రామిక నమూనాను మార్చి ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన శ్రీసిటీ దిగ్విజయంగా తన 17 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష నుండి పుట్టిన శ్రీసిటీ, అనతి కాలంలోనే ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌళిక వసతులతో, అత్యధిక పారిశ్రామిక పెట్టుబడులను ఆకరిస్తూ, దేశంలోని వివిధ పారిశ్రామిక నగరాలలో అగ్రగణ్యంగా నిలిచింది.

ప్రపంచ తయారీ కేంద్రంగా.. ఆంధ్ర–తమిళనాడు సరిహద్దులో తిరుపతి జిల్లాలో 2008, ఆగస్టు 8 న ప్రారంభించబడిన శ్రీసిటీ, 8,000 ఎకరాల విస్తీర్ణంలో భారతదేశంలో అతిపెద్ద ఏకీకృత వ్యాపార నగరం (Integrated Business City). ఈ పారిశ్రామిక కేంద్రం దాదాపు 45 వేల కోట్ల పెట్టుబడులతో 31 దేశాలకు చెందిన 240ం ప్రపంచ ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలకు నిలయమైంది. 35 జపనీస్ కంపెనీలకు ఆతిథ్యం ఇస్తూ, దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలిచింది. తన ప్రయాణంలో శ్రీసిటీ పలు అద్భుతమైన మైలురాళ్లను అధిగమించింది. రూ. 65,000 కోట్లకు పైగా ఎగుమతులు చేపట్టింది. 65,000ం ప్రత్యక్ష ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. వీరిలో 52% మహిళలు ఉంటూ "స్త్రీ సిటీ" అనే బిరుదు దక్కించుకుంది. నాలుగు ఓడరేవులు, రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు సమీపంలో వుంటూ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, IGBC గోల్డ్–రేటెడ్ గ్రీన్ ఎన్విరాన్‌మెంట్‌తో "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" నినాదానికి ప్రతిబింబంగా అవతరించింది.

'ఆత్మనిర్భర్ భారత్' కు కార్యరూపం..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రగతిశీల విధానాల ప్రోత్సాహంతో 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు దర్పంలా నిలిచింది. టూత్ బ్రష్‌ల నుండి ఆటోమొబైల్స్ వరకు, స్టీల్ ఫాస్టెనర్‌ల నుండి మెట్రో కోచ్‌ల వరకు, ఫుడ్ ప్రాసెసింగ్ నుండి ఎయిర్ కండిషనర్‌ల వరకు విభిన్న తయారీ రంగాలకు చెందిన కోల్గేట్, మోండెలెజ్, డైకిన్, ఆల్‌స్టామ్, కెల్లాగ్స్, ఇసుజు, కింబర్లీ–క్లార్క్ వంటి గ్లోబల్ సంస్థలు దేశీయ మార్కెట్‌లకు అవసరమైన ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తాయి. 60 కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తాయి. భారతదేశ విదేశీ మారక నిల్వలను బలోపేతం చేస్తాయి.ఎయిర్ కండిషనింగ్ తయారీలో అత్యంత వ్యూహాత్మక నగరంగా ప్రాముఖ్యత సంతరించుకుంది. అన్ని ప్రధాన AC యూనిట్ల తయారీదారులు ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేశారు. 2027 నాటికి శ్రీసిటీ భారతదేశ AC అమ్మకాలలో 60% కంటే ఎక్కువగా మరియు దేశ AC ఎగుమతుల్లో 80% వాటాను కలిగి ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి. ఈ విజయం ప్రముఖ ప్రపంచ తయారీ గమ్యస్థానంగా భారతదేశం స్థానాన్ని బలోపేతం చేస్తుంది. 2025లో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీసిటీకి అదనంగా 2,000 ఎకరాలను కేటాయించడం దాని శ్రీసిటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను గుర్తించింది. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలలో ఒకటైన LG ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీలో అడుగుపెట్టడం మరో ప్రధాన మైలురాయి. 300 ఎకరాలలో రూ. 7,000 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా 1,500ం ప్రత్యక్ష ఉద్యోగాలు, మరిన్ని పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నట్లు అంచనా. అదే సమయంలో దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లకు స్థానిక ఉపకరణాల తయారీని ఇది పెంచుతుంది.

శ్రీసిటీ నమూనాకు జాతీయ గుర్తింపు.. శ్రీసిటీ ప్రగతి ప్రయాణం జాతీయ దృష్టిని ఆకర్షించడం విశేషం. శ్రీసిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ తయారీ రంగం ఆర్థికంగా బలపడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కితాబిచ్చారు. శ్రీసిటీ భవిష్యత్ వృద్ధి భారతదేశ జిడిపికి కీలకమని ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ అభివర్ణించారు. ప్రపంచంలోని అత్యుత్తమ పారిశ్రామిక నమూనాలలో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. నీతి ఆయోగ్ సిఇఒ డాక్టర్ బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం శ్రీసిటీ పర్యావరణ నిర్వహణ, ప్రపంచ సమ్మిళితత్వాన్ని కొనియాడారు. ఈ ప్రాంతం యొక్క నీటి నిల్వ వినియోగ విధానాలు, వరద నివారణ వ్యవస్థలను హైలైట్ చేశారు. జపాన్, రష్యా, యుకె, బెల్జియం తదితర విదేశీ దౌత్యవేత్తలు మరియు రాయబారులు దాని ప్రపంచ సామర్థ్యాన్ని అభినంధించారు.'వర్క్–లివ్–లెర్న్–ప్లే' సూత్రంతో SEZ, DTZ, FTWZ, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ లుగా విభజించబడి సమ్మిళిత వృద్ధికి చిరునామాగా మారిన శ్రీసిటీ మోడల్ భారతీయ పారిశ్రామిక ప్రణాళికలో అరుదైనది. దీని సమ్మతి ఆధారిత భూసేకరణ, మహిళల ఉపాధి దృష్టి, ప్రశాంత పారిశ్రామిక అనుకూల వాతావరణం నూతనంగా అవతరించనున్న పారిశ్రామిక కేంద్రాలకు ఓ చక్కని కేస్ స్టడీగా చెప్పొచ్చు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్, కోపెన్‌హాగన్ బిజినెస్ స్కూల్ మరియు భారతదేశంలోని IAS శిక్షణ అకాడమీలు వంటి ప్రముఖ సంస్థలు శ్రీసిటీ మోడల్‌ను భవిష్యత్తు అభివృద్ధికి ఒక ప్రామాణికంగా నమోదు చేశాయి. స్వర్ణ ఆంధ్రప్రదేశ్ విజన్ 2047 లో భాగంగా ఆర్థిక అభివృద్ధిపై ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ రాష్ట్రవ్యాప్తంగా శ్రీసిటీ మోడల్‌ను అనుసరించాలని గట్టిగా సిఫార్సు చేయడం గమనార్హం.

వ్యాపారమే కాదు.. సామాజిక సేవలోను..పారిశ్రామిక కార్యకలాపాలతో పాటు పరిసర ప్రాంతాల సామాజిక ఆర్థికాభివృద్ధిలోను శ్రీసిటీ పాత్ర, ప్రభావం శ్లాఘనీయం. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్య సేవలు, సామాజిక మౌళిక సదుపాయాలు, జీవనోపాధి వంటి వివిధ కీలక సామాజిక అవసరాలపై సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు గత 17 ఏండ్లుగా కొనసాగిస్తున్నారు. 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుని శుక్రవారం (8.8.2025) తిరుపతి ఎన్టీఆర్ ట్రస్ట్ తో కలసి శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పలు పరిశ్రమల ఉద్యోగులు, విద్యార్థులు ఇందులో రక్తదానం చేశారు.

ప్రపంచ పటంలో స్థానం.. ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల నుండి "మేక్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్" వరకు శ్రీసిటీ 17 సంవత్సరాల ప్రయాణం దాని దార్శనికత, స్థితిస్థాపకత, సమ్మిళిత వృద్ధిని చాటి చెబుతోంది. పెట్టుబడుల కేంద్రంగానే కాకుండా, ప్రణాళికాబద్ధమైన సామాజిక మౌళిక సదుపాయాల ద్వారా భారతదేశ పారిశ్రామిక భవిష్యత్తును రూపొందించే అత్యుత్తమ ప్రదేశంగా ప్రపంచ పటంలో శ్రీసిటీ స్థానం దక్కించుకుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

సుస్థిర ప్రగతి దిశగా మరింత ముందుకు..

(డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, శ్రీసిటీ)

నేను పుట్టిన ప్రాంతానికి ఏదైనా చేయాలన్న బలమైన కోరికతో పురుడుపోసుకున్న శ్రీసిటీ, నేడు ప్రపంచ తయారీ గమ్యస్థానంగా మారడం ఎంతో సంతోషంగా వుంది. పరిశ్రమలు, ఉపాధితో పాటు సామాజిక వసతుల కల్పనపై ప్రస్తుతం దృష్టి సారిస్తున్నాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహక పారిశ్రామిక విధానాలు, సహకారం భవిష్యత్తులో శ్రీసిటీని సుస్థిర ప్రగతి దిశగా మరింత వేగంగా ముందుకు నడిపిస్తుంది.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి( ఆర్గనైజేషన్ ) గా : కందుకూరి హుమేష్

**వెదురుకుప్పం (శ్రీరంగరాజపురం) (స్వర్ణ సాగరం) ఆగస్టు 8:**

చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి(ఆర్గనైజేషన్) గా వెదురుకుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందుకూరు హుమేష్ ను నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ నియామక పత్రాన్ని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రమేష్ బాబు సమక్షంలో అందించారు.కార్వేటినగరం మండలం అన్నూరు లో గంగాధర నెల్లూరు నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కందుకూరు



హుమేష్ మాట్లాడుతూ తనను జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ గా నియమించిన షర్మిలారెడ్డి కి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు ఈ పదవి రావడానికి సహకరించిన చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ కి, జీడి నెల్లూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రమేష్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు మరింత బాధ్యత పెరిగిందని, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి,ఏపీ సి సి మాజీ కార్యదర్శి ఏపీ పరదేశి మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## బాలసంస్కారకేంద్రాల నిర్వహణ కు రూలక్షవిరాళం



వైద్య సేవా సమితి చైర్మన్ పొన్నలూరు వితరణ

**నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 8**

సింహపురి వైద్య సేవా సమితి (జయభారత్ హాస్పిటల్ ) గిరిజన కాలనీ లలో నిర్వహిస్తున్న బాలసంస్కార కేంద్రాల నిర్వహణ కు సింహపురి వైద్య సేవా సమితి చైర్మన్ పొన్నలూరు సీతారామి రెడ్డి వారి తల్లితండ్రులు పొన్నలూరు వీరారాఘవ రెడ్డి, శ్రీమతి రాజేశ్వరమ్మ ల జ్ఞాపకార్థం ఒక లక్ష రూపాయలు విరాళం చెక్ ను సంస్థ ఉపాధ్యక్షులు బాలు సుబ్బారావుకు అందచేశారు. ఈ సందర్భంగాసీతారామి రెడ్డి మాట్లాడుతూ మా సంస్థ గిరిజన లకొరకు విద్య, వైద్య, ఉపాధి రంగాలలో చేయూతనిస్తున్నామని తెలిపారు. జయభారత్ హాస్పిటల్ లో గిరిజనల కొరకు ఉచితంగా 10పడకల వైద్యశాల నిర్వహిస్తునామని. అదేవిధంగా 54 గిరిజన కాలని లలో బాలబాలికలకు బాలసంస్కార కేంద్రాలు నిర్వహిస్తున్నామని వీటి ద్వారా పిల్లలకు చదువు తోపాటు సంస్కారము, దేశభక్తి విషయాలను నేర్పుతున్నామని, వీటి ద్వారా పిల్లలు లో విద్య పై ఆసక్తి పెరిగి మధ్యలో చదువు మానేయకుండా కొనసాగిస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి గుర్రం సుధాకర్ , జనరల్ మేనేజర్ గురుప్రసాద్ అకౌంట్స్ మేనేజర్ రమణయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో డి ఎల్ డి ఏ కార్యాలయాలు ఎఫ్ ఎస్ బి ఎస్ సెమెన్ కేంద్రాలు



ఏపీఎల్ డి ఏ చైర్మన్ గొల్లపల్లి

**నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 8**

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో డీఎల్ కార్యాలయాలు మరియు ఫాంలుఎఫ్ ఎస్ బి ఎస్ సెమెన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ పేర్కొన్నారు గుంటూరులోని తన కార్యాలయంలో పశుగణాభివృద్ధి సంస్థలో చేపట్టాల్సిన పలు అంశాలపై సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న డి ఎల్ డి.ఏ చైర్మన్లు సూచించిన పలు అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు.త్వరలో అన్ని జిల్లాలలో డీఎల్ డి ఎ కార్యాలయాలు ఫాంలుఎఫ్ ఎస్ బి ఎస్ సెమెన్ సెంటర్లుఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లాల డిఎల్ డి ఎ చైర్మన్లు అధికారులు పాల్గొన్నారు

## పేటలో శనివారం పవర్ కట్....!



**స్వర్ణసాగరం (నాయుడుపేట) ఆగస్టు08.**

నాయుడుపేట పట్టణంలోని 33/11కేవీ సబ్స్టేషన్ నుండి వెళ్లే అన్ని 11 కెవి ఫీడర్ల లో అత్యవసర మరమ్మత్తుల చేయడం కోసం శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ నాయుడుపేట పట్టణ ఏఈఈ ఎం శివ శంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నాయుడుపేట పట్టణం లోని లోతువానిగుంట,ఎల్ ఎ సాగరం,బీడీ కాలనీ,భూపయ్య కాలనీ,అగ్రహార పేట,పిచ్చిరెడ్డి తోపు,అమరా గార్డెన్,చంద్రమౌళి నగర్,పిచ్చిరెడ్డి తోపు,విజయ గణపతి టెంపుల్ ఏరియా,టీచర్స్ కాలనీ,బాలాజీ గార్డెన్,గాంధీ మందిరం,జైహింద్ కాలనీ,పొగ గొట్టం,గరిడి వీధి,కోళ్ల ఫారం,ఆవని హోమ్స్ ,కాళహస్తి బైపాస్ రోడ్,హెచ్ పి పెట్రోల్ బంక్ ,రాజగోపాల పురం,శ్రీరామ్ నగర్,అశోక్ నగర్,విన్నమాల గేట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. పట్టణ ప్రజలు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## "వైభవంగా వరలక్ష్మీ వ్రతం" పూజలు

### గృహాలలో శ్రావణ శుక్రవారం శోభలు



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 8**

మండలంలోని గ్రామాలలో మహిళలు శ్రీ లక్ష్మీదేవికి ప్రీతి పాత్రమైన శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజించి ముత్తైదు వులకు వాయినాలు సమర్పించి తోరణాలు కట్టుకున్నారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా లక్ష్మీదేవి తమ ముంగిట్లో కొలువై ఉంటుందన్న విశ్వాసం భక్తులలో ఉండడం విశేషం. వరిగొండ గ్రామం శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రావణ శుక్రవార వేడుకలను జరుపుకున్నారు

# ఘనంగా అగర్లకు పూజలు

ఐరాల, ఆగస్టు 8 : స్వర్ణ సాగరం




ఘనంగా అగర్లకు పూజలు, ఐరాల శుక్రవారం ఐరాల మండలం దివిటివారి పల్లి గ్రామం ప్రజలు ప్రతి ఏడాది ఘనంగా అగర్లకు పూజా కార్యక్రమంలో భాగంగా ధూప దీప నైవేద్యాలు నిర్వహిస్తారు, దిటివారి పల్లి గ్రామం నుండి అటవీ ప్రాంతంలో ఉన్నటువంటి అగాల్లమ్మకు ఘనంగా పూజలు నిర్వహించి, ప్రసాదాలను ఇంటి వద్దకు తెచ్చుకొని అందరికీ పంచి పెడతారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ముదివర్తి పాలెం హై స్కూల్ విద్యార్థులు

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఆగస్టు 8




ఏసిస్టేడియం నెల్లూరులో జరిగినటువంటి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముదివర్తి పాలెం విద్యార్థులు సెలెక్ట్ అయినారు. వై హర్షవర్ధన్ లాంగ్ జంప్ కి, పి. వాసు జావిలిన్ త్రోకి సెలెక్ట్ అయినారు. వీరు త్వరలో బాపట్లలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానంద రావు ,వ్యాయామ ఉపాధ్యాయుడు వి.నాగరాజు తెలియజేశారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ శేషు కుమార్ సంతోషం వ్యక్తం చేశారు

# సాయిబాబా ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం



స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 08

తెలుగింటి ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకునే సౌభాగ్య వ్రతం...అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని ఈ వ్రతాన్ని ఆడపడుచులు చేపడుతారు. వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఆచరిస్తారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బాసబోయిన రఘుసాయి కావ్య, సాయిబాబా ఆలయంలో వరలక్ష్మీ వ్రతానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# బిజెపి కార్యకర్తల సమావేశం



పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 8.

మండలంలోని తాల్వాయిపాడు గ్రామంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు శుక్రవారం సాయంత్రం ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు, మాజీ అధ్యక్షులు గోగుతోట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.


# రెండు రోజుల్లో లోకల్ ట్రైన్ రద్దు

స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 08.



తిరుపతి జిల్లా నాయుడుపేట రైల్వే ప్రయాణికులకు విజ్ఞప్తి నేటి నుంచి సులూరుపేట నుంచి నెల్లూరు వెళ్లే లోకల్ ట్రైన్ నెంబర్: 6 6 0 3 7 (3వ లోకల్), నెల్లూరు నుంచి సూళ్లూరుపేట వచ్చే లోకల్ ట్రైన్ నెంబర్:6 6 0 3 8 లను శనివారం సోమవారం పూర్తిగా రద్దు చేశారు అని వినరపు స్టేషన్ మాస్టర్ ఎస్ ఎస్ చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు ప్రయాణికులు గమనించి ప్రయాణాలు చేయాలని కోరారు.

# గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు

కాణిపాకం, ఆగస్టు 8 స్వర్ణ సాగరం:

గణనాధుని సేవలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ రావు , కుటుంబ సమేతంగా, మరియు తూహిన్ కుమార్, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, సూపర్డెంట్ వాసు, సి.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్.ఐ నరసింహులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది, ఐరాల రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు నిల్లు- విద్యార్థులు ఫుల్లు

## 116 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు!

## ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు.



పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 8.

ఎండనకా.. వాననకా చెమటోడ్చి బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం ఉన్నత చదువులు చదివించాలనే సంకల్పంతో కాయ కష్టం చేసే తల్లిదండ్రులకు పాఠశాలలోని ఉపాధ్యాయుల కొరతతో గొంతులో వెలగపండు ఇరుక్కున్న చందాన తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన పెళ్ళకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు 116 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ముఖ్యంగా 2025- 26 విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదవ తరగతి 23మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే కేవలం మ్యాథ్స్, సోషల్ కు సంబంధించిన ఇద్దరు ఉపాధ్యాయులతోనే పాఠశాలను అతి కష్టం మీద కొనసాగిస్తుండడం విశేషం. మిగిలిన ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఫిజిక్స్, బయాలజీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు అందుబాటులో లేకపోవడంతో ఇక్కడ తరగతులు సక్రమంగా జరగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలో మొత్తం సుమారు 12 మంది ఉపాధ్యాయులు ఉంటూ విద్యార్థులకు బోధన చేయాల్సిన ఉండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండడం వల్ల పాఠ్యాంశాలు పూర్తికావడం లేదని అటు విద్యార్థులు ఇటు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లాలో ఎక్కడా లేని విధంగా.......**


మండల కేంద్రమైన పెళ్ళకూరులో కేవలం ఇద్దరు ఉపాధ్యాయులతో 116 మంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో చదువులు చెప్పే పరిస్థితి లేదు. అయితే జిల్లాలో ఎక్కడా లేనివిధంగా పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు టి రవీంద్రబాబును గూడూరు ఎంఈఓ గా, బయాలజీ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లను పెళ్ళకూరు ఎంఈఓ గా, తెలుగు ఉపాధ్యాయురాలు జి శిరీష కోట ఎంఈఓ గా (ఫుల్ అడిషనల్ చార్జ్) బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఒకే పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు స్కూల్ అసిస్టెంట్ టీచర్లను వివిధ ప్రాంతాలకు ఎంఈఓ లుగా పూర్తి బాధ్యతలు అప్పగించడం వల్ల స్థానిక పాఠశాలలో విద్యార్థులకు బోధన అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పాఠశాలకు పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రత్యేకత గాజుల అలంకారంతో దర్శనమిచ్చిన గ్రామ దేవత పోలేరమ్మ...!

## 25108 డజన్ల గాజులతో ప్రత్యేక అలంకరణలతో అమ్మవారి దర్శనం......



స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 08.



వరలక్ష్మీ వ్రతానికిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా నాయుడుపేట లో నడిబొడ్డున వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారి25108 డజన్ల గాజులతో ప్రత్యేక అలంకరణలతో అమ్మవారి భక్తులకు దర్శనం కల్పించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయం వద్ద భక్తులు దర్శనం ఏర్పాట్లు కల్పించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి గణేష్ మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని నాయుడుపేట గ్రామ దేవత శ్రీ శ్రీ పోలేరమ్మ అమ్మవారికి 25108 ప్రజలతో ప్రత్యేక అలంకరణతో అమ్మవారు దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు అదే విధంగా వచ్చేసిన భక్తులకు అందరికీ తీర్థప్రసాదాలు అందుకొని అమ్మవారి కృపా కటాక్షాలు తో అన్ని కుటుంబాలు సంతోషంగా ఉండాలని వారు అన్నారు.

# ఘనంగా చండీ హెూమం

## శివ,పార్వతులకు ప్రత్యేక పూజలు

## వైభవంగా వరలక్ష్మీ వ్రతం పూజలు

## భక్తులతో కిక్కిరిసిన బాలామృత్యుంజయేశ్వర స్వామి ఆలయం

స్వర్ణ సాగరం ఓజిలి ఆగష్టు 08:






మండలంలోని సగుటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ లెక్కల మల్లికార్జున్ నాయుడు ఆధ్వర్యంలో ఆలయ పండితులు రెండవ రోజు శివ,పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో గణపతి పూజ, కలశ స్థాపన, శ్రీ చండీ దేవత అవగాహన, ఆరాధన, అర్చన,శ్రీ చండీ సప్తశతి ఏకాదశ రుద్రాభిషేకం, మహా నివేదన, మహా మంగళహారతి కార్యక్రమాలను వేడుకగా నిర్వహించారు. సాయంత్రం మహాగణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, నక్షత్ర హెూమం, నవగ్రహ హెూమం, రుద్ర హెూమం, శ్రీ చండీ సప్తశతి హెూమం, మహా పూర్ణాహుతి, మహా నివేదన, మహా మంగళహారతి కార్యక్రమాలను భక్తుల సమక్షంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సగుటూరు గ్రామం చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు ఆలయం చేరుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మణ్ణీల ను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయంలో భక్తులందరికీ ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ చైర్మన్ లెక్కల మల్లికార్జున నాయుడు వస్తువులు కల్పించారు. ఆలయము కు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను ఆలయ ట్రస్ట్ చైర్మన్ వితరణ చేశారు. ఆలయంలో పూజలు నిర్వహించేందుకు భక్తులందరూ తమకు తోచిన విధంగా విరాళాలను అందించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని చైర్మన్ తెలియజేశారు. నూతన ఆలయంలో స్వామి అమ్మవార్లకు పూజలు నిమిత్తం విరాళాలను అందించాలని తెలియజేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# నియోజకవర్గం లో కాంగ్రెస్ పునర్జీవనం దిశగా నడిపిస్తా..?

## కాంగ్రెస్ ఇంచార్జి డి రమేష్ బాబు



కార్వేటి నగరం: (శ్రీరంగరాజపురం)
:స్వర్ణ సాగరం: (ఆగస్టు 8)

గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటని, అలాంటి నియోజకవర్గంలో పునర్జీవనం కోసం కార్యకర్తలను నియమించుకోవాల్సి ఉందని, అందుకు ప్రతి మండల అధ్యక్షులు కృషి అవసరమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డి రమేష్ బాబు తెలిపారు.గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరం మండలం అన్నూరు గ్రామంలో శుక్రవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్చార్జి డి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో భాగంగా 6 మండల అధ్యక్షులతోపాటు కమిటీ సభ్యులతో సమావేశానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇన్చార్జి మాట్లాడుతూ. .. దేశానికి కాబోయే భావి ప్రధాని రాహుల్ గాంధీ నేడు యావత్ భారతదేశం తిరిగి చేసేలా రాహుల్ గాంధీ ప్రసంగం నేడు చర్చనీయాసమైంది. పార్లమెంటులో ప్రసంగాలతో పాటు, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే బిజెపి పాలను చూపే విధంగా రాహుల్ ఆరితేరారని నేడు అన్ని పార్టీలు సమర్థత తెలుపుతున్నాయి. అలాగే వారానికి మునుపు నా దగ్గర ఎన్నికల సంఘం బిజెపితో కలిసి దేశద్రోహానికి పాల్పడిందని, అది ఏ విధంగా అంటే ఓట్ల కుంభకోణం జరిగిందని, ఆ కుంభకోణం తోని 19, 24 ఎన్నికలు తీరే నిదర్శనం అన్నారు. ఆ నిదర్శనమే ఓట్ల కుంభకోణం దానికి నా దగ్గర సాక్షాలు ఉన్నాయని, అంటే అను బాంబు విస్ఫోటనం జరుగుతుందని, గురువారం ఆధారాలతో మీడియా ముందుకు తెచ్చారని ప్రసంసించారు. అలాగే ఎక్కడికి విచ్చేసిన చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దొడ్డారెడ్డి రెడ్డి రాంభూపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్ లకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ పిలుపునిచ్చారు. అనంతరం చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ఈసీని అడ్డుపెట్టుకుని గెలుస్తూ వస్తుందని.. సాక్షాత్తు పార్లమెంటులోని అను బాంబు పేల్చినారు రాహుల్ గాంధీ నేడు.. ఈసీ బిజెపి నాయకులతో చేతులు కలిపి ఓట్ల కుంభకో నాన్ని గురించి చేసిన ఘటనను.. సంక్షిప్తంగా వీడియో రూపంగా ప్రెస్ కి వివరించి ఆదర్శ నాయకుడిగా దడ పుట్టించారని అభినందించారు.దీంతో దేశవ్యాప్తంగా రాహుల్ ఇమేజ్ ఒక్కసారిగాని నెట్లో వైరల్ అయిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాట్లాడుతూ రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ నాయకత్వం ఎంతో పటిష్టంగా ఉందని, ప్రతి అధ్యక్షులు గ్రామాలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చరిత్రను వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిసిల్ అధ్యక్షులు కన్నన్, మండల అధ్యక్షులు గౌతమ్, ఉమేష్, రామ్, నాదమునిరెడ్డి చంద్రబాబు లు పాల్గొన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరసింహులు చెంగారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సుబ్బు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు దినకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్..!

**వరలక్ష్మీ వ్రతం నాడు కూడా తరగతి గదులు నిర్వహించారు....!**

**తరగతులను అడ్డుకున్న నాయుడుపేట ఏబీవీపీ విద్యార్థి నాయకులు.......!**

**విద్యాశాఖ అధికారులు స్పందించి అలాంటి పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి......!**






స్వర్ణ సాగరం (నాయుడుపేట) ఆగస్టు 08.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం లో ఉన్న అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఒక జీవో ఉంటుంది కానీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి మాత్రం ప్రత్యేక జీవో ఉంటుందా అని అంటున్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా వరలక్ష్మీ వ్రతం నాడు పాఠశాలను నడుపుతుండగా తరగతి లను ఏబీవీపి విద్యార్థి నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ఒక జీవో ఉంటుంది కానీ నాయుడుపేట నారాయణ విద్యాసంస్థలకు ప్రత్యేకత జీవో ఉంటుందని ప్రశ్నించారు. వరలక్ష్మి వ్రతం నాడు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినప్పటికీ నాయుడుపేట నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రభుత్వానికి విరుద్ధంగా ఈరోజు తరగతుల నిర్వహించారు. ప్రభుత్వ సెలవు దినంలో కూడా పాఠశాలలు నడుపుతున్న టువంటి పాఠశాల పై విద్యాధికారులు స్పందించి అటువంటి పాఠశాలలపై తగు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు.

# ఇంటింటికి జాతీయ జెండా ఎగరేద్దాం దేశ సమైక్యతను చాటిద్దాం

**-మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్**

**ఘనంగా క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం**







కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు, 08

క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం పురస్కరించుకొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు శుక్రవారం ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ముక్కు కాశిరెడ్డి కాలనిలో "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనిలో దేశ భక్తిని చాటుతూ స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పిస్తూ "వందేమాతరం" హర్ ఘర్ తిరంగా " స్వరాజ్యం మన జన్మ హక్కు అనే నినాదాలతో ర్యాలీ చేశారు.ఈ సందర్భంగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్రం కోసం చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని వివరించారు."హర్ ఘర్ తిరంగా" నినాదం భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలు తమ ఇళ్లలో భారత జాతీయ జెండాను ఎగురవేసి,దేశభక్తిని చాటుకోవాలని ప్రోత్సహిస్తుందని ఈ ప్రచారం ద్వారా, ప్రతి ఇంటిలో జెండా ఎగురవేయడం ద్వారా ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని అన్నారు.ప్రజలలో దేశభక్తి భావాలను పెంపొందించడానికి మరియు జాతీయ ఐక్యతను బలోపేతం చేయడానికి "హర్ ఘర్ తిరంగా" ప్రచారం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ ప్రచారం ద్వారా,దేశవ్యాప్తంగా ప్రజలు ఒకే జెండా కిందకు వచ్చి జాతీయ సమైక్యతను చాటుకుంటారని ఇది భారతీయ సంస్కృతి మరియు వారసత్వం యొక్క ప్రాముఖ్యతను కూడా తెలియజేస్తుందని అన్నారు.అనంతరం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ విద్యార్థులకు జాతీయ జెండాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గంధం శ్యాముల్ గెర్షోమ్, కోఆర్డినేటర్ పి.నవ కుమార్, అంగన్వాడీ టీచర్ దుర్గ,స్థానిక ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నార

# రక్షాబంధన్ స్పెషల్ స్వీట్ డోర్నకల్ శంకర్ స్వీట్ హోమ్

**సరసమైన ధరలకు నాణ్యమైన రుచికరమైన స్వీట్లు**



స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 08

రాఖీ పౌర్ణమి' దేశవ్యాప్తంగా భాషా, బేధాలు లేకుండా సెలబ్రేట్ చేసుకునే అతి కొద్ది పండగల్లో ఒకటి. సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకనే ఈ రక్షాబంధన్. ఈ సందర్భంగా అక్కచెల్లెళ్లు తమ ప్రియమైన అన్నదమ్ములకు కట్టే రాఖీలనుఎంతో శ్రద్ధగా ఎంచుకుంటారు. అలాగే, రాఖీ కట్టిన తర్వాత తినిపించే మిఠాయి కూడా అంతే ప్రత్యేకంగా ఉండాలనుకుంటున్నారా అయితే,డోర్నకల్ పట్టణంలోని శంకర్ స్వీట్ హోమ్ సరసమైన ధరలకు నాణ్యమైన రుచికరమైన స్వీట్ లను అందిస్తుంది.గత అరు దశాబ్దాలుగా డోర్నకల్ మండల ప్రజలకు స్వచ్ఛమైన నెయ్యితో చేసిన రుచికరమైన అన్ని రకాల స్వీట్లు ను తక్కువ ధరలకే అందిస్తున్నామని షాప్ యజమానులు సురేష్, అభిషేక్,తెలిపారు .

# నీటి ప్రవాహాలను అడ్డగిస్తే చట్ట పర చర్యలు తప్పవు:

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**





కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 08

నీటి ప్రవాహవాలను ప్రజలు అడ్డగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా 10వ వార్డులోని పాతూరు ప్రాంతంలో ప్రజలు ఫిర్యాదు మేరకు పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకోగా ఈ ప్రాంతంలో నీటి ప్రవాహాలను స్థానిక ప్రజలు అడ్డగించి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న దృష్ట్యా చైర్మన్ స్వతహాగా వెళ్లి పరిశీలించి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి ప్రవాహాలను అడ్డగించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సమస్యలు స్థానికంగా సామరస్యంగా పరిశీలించుకోవాలని ఆయన హితవు పలికారు.హైవే నిర్మాణ వలన పాతురు ప్రాంతం లోతట్టు ప్రాంతంగా మారిందని, భారీ వర్షాలు కురిస్తే ఆ ప్రాంతమంతా ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఉందని, కావున అధికారులు ముందుగానే ఆ సమస్యను దృష్టిలో ఉంచుకొని ముందుగానే పరిష్కార మార్గాలు వెతకాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మేస్త్రి రత్తయ్య కౌన్సిలర్ దాసరి పద్మ, కో ఆప్షన్ చింతం శ్రీనివాసులు, ఆ ప్రాంత పెద్దలు ఇంకొల్లు వెంకటేశ్వర రెడ్డి, ఓబులేసు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐరీష్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు/ 08



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గల ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం బోనాల పండుగ సంబరాలను విద్యార్థులు,ఉపాధ్యాయులు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలు ప్రతిబింబించే విధంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలురు పోతురాజుల వేషాలతో సందడి చేయగా, బాలికలు బోనాలు ఎత్తుకుని ఊరేగించారు.శ్రావణ మాసంలో జరుపుకునే ముఖ్యమైన పండుగ బోనాల పండుగ అని అన్నారు.విద్యార్థులకు అనాదిగా వస్తున్న మన సంస్కృతి,సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఇళ్లలో తయారు చేసిన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు.విద్యార్థుల సంప్రదాయ వస్త్రధారణ,డప్పు చప్పుళ్లు,పోతరాజు వేషధారణ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఐరీష్ ఒలంపియాడ్ స్కూల్ కరస్పాండెంట్ మన్నె మురళీధర్,ప్రిన్సిపాల్ నంద్యాల సృజనా రెడ్డి, జి, భవానీ,పలుసు జ్యోతి,జె రాధిక,ఎండీ అస్మా, మౌనిక, ఉదయశ్రీ,వర్షిని,అటెండర్ సట్టు శ్రీను,విద్యార్థులు, విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా 17 మహాసభల సందర్భంగా 12వ తేదీ జరిగే ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలి..



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 08

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా 17 మహాసభలు ఆగస్టు 12, 13 తేదీల్లో కనిగిరిలో జరుగుతున్న సందర్భంగా 12వ తేదీ సాయంత్రం 3 గంటలకు టీచర్స్ అకాడమీ నుండి ప్రదర్శన, 4 గంటలకు క్లబ్ రోడ్ లో బహిరంగ సభ జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి తెలియజేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ లో బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేదీ జరిగే బహిరంగ సభకు కనిగిరి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి పి సి కేశవరావు, రైతు సంఘం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్మాలపాటి మాల్యాద్రి, డివైఎఫ్ఐ నాయకులు పి నరేంద్ర , మహిళా నాయకురాలు కే వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నెలమట్టం



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఆగస్టు 8:-

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం గౌని తిమ్మేపల్లి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి న్యూకాలనీలో కరెంట్ స్తంభం మరియు ట్రాన్స్‌ఫార్మెట్ దెబ్బతిన్నాయి. నిన్న రాత్రి నుండి విద్యుత్ సరఫరా లేదు మరియు గ్రామంలో చాలా స్తంభాలు దెబ్బతిన్న స్థితిలో ప్రమాదకరమైన స్థితిలో ఉన్నాయి. స్పందించడానికి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కరెంటు సరఫరా చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీకాళహస్తిలో మహిళల భద్రతకు పోలీసు గస్తీ కోసం వినతి



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మరియు మహిళా కళాశాల విద్యార్థినుల భద్రత దృష్ట్యా, ఆ ప్రాంతంలో పోలీసు గస్తీ ఏర్పాటు చేసి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ తలపా దామోదరం రెడ్డి వినతిపత్రం సమర్పించారు. శ్రీ తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసీ బస్టాండ్ నుండి మహిళా జూనియర్ కళాశాల వరకు ప్రతిరోజూ ఉదయం మరియు సాయంత్రం కళాశాలకు వెళ్ళే విద్యార్థినులు, మరియు ఆసుపత్రికి వైద్యం కోసం నిరంతరం వచ్చే వందలాది మంది ప్రజల భద్రత దృష్ట్యా, అలాగే రోజురోజుకూ పెరిగిపోతున్న అసాంఘిక కార్యకలాపాల నేపథ్యంలో, ఆ మార్గంలో పోలీసు గస్తీ అత్యవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, పురుషోత్తం, నాగరాజు, అరుణ్, సంతోష్, జోసెఫ్, చరణ్, సారథి, ఆసిఫ్, తేజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీకాళహస్తి ఋణ మేళా

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శ్రీకాళహస్తికి చెందిన 5 శాఖల సిబ్బంది ఈరోజు సాయంత్రం వ్యాపారస్తులకు ఋణ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పురవీధుల్లో ప్రచారం నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి ఎంప్లాయ్-ఏమెంట్ జనరేషన్ పథకాలను, మరియు ఎస్‌బీఐ నూతనంగా ప్రవేశపెట్టిన బిజినెస్ రూల్ ఇంజిన్ ( బిఆర్ ఈ ) పథకం గురించి వివరించారు. ఈ బిఆర్ ఈ ) పథకం ద్వారా వ్యాపారస్తుల జిఎస్టి మరియు ఐటీ రిటర్న్ ఆధారంగా కేవలం ఒక గంటలోనే కంప్యూటర్ ద్వారా ఋణం మంజూరు చేయబడుతుంది. 2 కోట్ల రూపాయల వరకు ఋణానికి ఎటువంటి ఆస్తి తనఖా అవసరం లేదు. ఈ అవకాశాన్ని వ్యాపారస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీ ఫణి కుమార్, మరియు ఎడిబి శాఖ చీఫ్ మేనేజర్ శ్రీ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ శ్రీకాళహస్తికి చెందిన అన్ని శాఖల ఉద్యోగులు, దేవస్థానం, శ్రీకాళహస్తి, కోవనూరు శాఖల మేనేజర్లు పాల్గొన్నారు.

# టి.జే.ఏ అసోసియేషన్ మేళ్లచెరువు మండల అధ్యక్షుడిగా మహేష్ నియామకం

## ఉత్తర్వుల ప్రతి అందజేసిన షేక్ సైదా

## తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా





స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు/ 08

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి.జే.ఏ) రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి.జే.ఏ)సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు శుక్రవారం టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మేళ్ల చెరువు మండల అధ్యక్షుడిగా కొమ్ము మహేష్ ను నియమిస్తూ హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని సూర్యాపేట జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు ఉత్తర్వుల ప్రతి నిఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ మేళ్ల చెరువు మండలంలో టీజేఏ జర్నలిస్ట్ కమిటీలను వేయాలని, యూనియన్ కి సహకరిస్తూ యూనియన్ సమావేశాలకు హాజరవుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జర్నలిస్ట్ ల ఎదుగుదల కు పాటుపడాలన్నారు. అనంతరం టి.జే.ఏ మేళ్ల చెరువు మండల అధ్యక్షుడు కొమ్ము మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో టీజేఏ మేళ్లచెరువు మండల అధ్యక్షుడిగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్,సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర హుజూర్ నగర్ మండల అధ్యక్షులు కొండమీది నరసింహారావు పాల్గొన్నారు.

# భారతీయ పౌరసత్వానికి ముప్పు: సీపీఎం ఆందోళన

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్





భారతీయ పౌరసత్వానికి ఎస్ఐ ఆర్ వలన ముప్పు: సీపీఎం ఆందోళన శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ (సమ్మర్ ఇంటెన్సివ్ రివిజన్) విధానం ద్వారా భారతీయ పౌరుల పౌరసత్వానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక పెండ్లి మండపం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఈ విధానానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాలని చూస్తోందని అన్నారు. ఓటర్ల జాబితాల సవరణ పేరుతో ఎన్నికల సంఘం ఓటర్ల పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారాన్ని స్వాధీనం చేసుకుంటోందని, దీనివల్ల ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధీనంలోని ఎన్నికల సంఘం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై చేస్తున్న ఈ దాడిని ప్రజలంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య, రాధమ్మ, వెంకటేష్, వెలివేంద్రం తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై కూటమి ప్రభుత్వం కుల వివక్షత తగదు

## కూటమి వైఖరిని ఖండిస్తున్న సమతా సైనిక్ దళ్ సంస్థ

స్వర్ణ సాగరం రమేష్ దక్కిలి



తిరుపతి జిల్లా దక్కిలి మండలంలో నీరజ్ ప్రథమ చికిత్స కేంద్రం నడుపుతున్న డాక్టర్ ఎం వెంకటరమణ ఒక ధళితుడు అని,అతడిని చిన్న చూపు చూస్తూ,కొంతమంది అగ్రకులస్తులు,బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలుసుకున్న సమతా సైనిక్ దళ్ సంస్థ దక్కిలి కి చేరుకుని ఒక దళితుడి పై అరాచకాలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ఖండిస్తూ ,దళితులపై అరాచకాలకు పాల్పడుతూ,దౌర్జన్యాలకు దిగిన వారిపై,సమతా సైనిక దళ్ సంస్థ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అదేవిధంగా దక్కిలి మండలంలో దళితులకు పలు సమస్యలు ఉన్నాయని,ప్రభుత్వ అధికారులకు మరియు నాయకులకు సమస్యలు చెప్పుకుంటే,ఆ సమస్యలను పెడచెవ్వున పెట్టి దళితులను అణిచివేసే కార్యక్రమాలు చేపడుతున్నారని ఇది కూటమి ప్రభుత్వానికి తగదని తెలియజేశారు. దక్కిలి నీరజ్ ప్రథమ చికిత్స కేంద్రం నడుపుతున్న డాక్టర్ ఎం వెంకటరమణ పై ప్రభుత్వ అధికార ముసుగులో ఉన్న కొంతమంది నాయకులు,ఆసుపత్రిని మూసివేయాలని మెడికల్ అధికారులను రెచ్చగొట్టి బలవంతంగా నోటీసులు ఇవ్వడమే కాకుండా మూసివేసే ప్రయత్నాలు జరపడం దుర్మార్గమైన చర్య అని తెలియజేశారు. ఒక దళితుడు బ్రతుకుతెరువు కోసం పేద ప్రజలకు సేవ చేయుట కొరకు ఆసపత్రిని నడుపుతుండగా అతడిపై కొంతమంది అగ్రకులస్తులు,అధికార యంత్రాంగం మరియు దౌర్జన్యానికి పాల్పడడం సరికాదని ఈ సమస్యపై సమతా సైనిక్ దళ్ పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఒక దళిత బిడ్డ ఆర్ఎంపీ డాక్టర్ ఎం వెంకటరమణ సమస్యపై కదిలిన మండల ప్రజలు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేతో ప్రజలు మాట్లాడే ప్రయత్నాలు జరపగా,సమాధానం దాటి వేస్తూ సమస్యలు ఉంటే వెంకటగిరి కి రమ్మని చెప్పడం చర్చనీయాంసంగా మారింది. కూటమి ప్రభుత్వం అంటే ప్రజల అభివృద్ధి శ్రేయస్సు కొరకు చెప్పుకోబడిన పాలనలో,దళితులకు చెందాల్సిన హక్కులను కాలరాస్తున్నారని అనడానికి ఇది నిదర్శనంగా మారింది. ఇది రాజకీయ కుట్ర?లేక కుల వివక్ష ?ఎందుకు ఒక దళిత డాక్టర్ పై కక్ష సాధింపు ? అనేది తెలియాల్సి ఉంది.


# లక్ష్మి అనుగ్రహం కోసం డ్రైడే గా ఫ్రైడే

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 08

రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు రేణిగుంటలోని బుగ్గవీధిలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ హెల్త్ సూపర్వైజర్ కామరాజు ఫ్రైడే - డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం విజయవంతం అయ్యేందుకు ఆరోగ్యం, సంపద, సమయం చాలా ముఖ్యమని, ఐతే సంపదలు పెంచుకునేందుకే సమయం వినియోగిస్తూ చాలా మంది ఆరోగ్యాన్ని లెక్క చేయరని, ఎంత సంపాదించినా ఆరోగ్యం దెబ్బతింటే మళ్ళీ దాన్ని పొందడం కోసం అన్ని సంపదలు వదులుకున్నా తిరిగి పొందటం కష్టమని తెలిపారు. నిల్వ ఉండే నీటిలో మాత్రమే దోమలు గ్రుడ్లు పెడతాయని, ఒక్కో ఆడ దోమ ఒక్క సారికే సుమారు 200 గ్రుడ్లు పెడుతుందని, ఆ గ్రుడ్లు 8-10 రోజులలో తిరిగి ప్రౌఢ దోమలుగ వృద్ధి చెందుతాయని, అందుకే ప్రతి శుక్రవారం భారతీయ గృహిణులు తమ ఇంట మరియు ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి శుభ్రంచేసి తిరిగి తమ అవసరాల మేరకు పట్టుకుంటారనీ, ఈ విధంగా చేయడంతో దోమలు పెట్టిన గ్రుడ్లు వాటి లార్వా, ప్యూపా దశలలోనే నశించి ప్రౌఢ దోమల ఉత్పత్తి అరికట్టబడి దోమల వ్యాధుల నివారణ సాధ్యమౌతోందనే నిజం మనం తెలుసుకోవాలని అన్నారు. దీనిలో దాగివున్న సత్యం తగిన సమయంలో తగిన విధంగా మన పూర్వీకులు ఎలా వ్యవహరించారో, నేటికీ అది ఎలా కొనసాగుతూ ఉందో, అది నేడు మనం ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలనడంలో కూడా ఉందన్నారు. ఇదంతా ఎందుకంటే కొన్ని రకాల వ్యాధులు నివారించడంలో భారతీయుల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు ఎలా ఉపయోగపడుతున్నాయో గమనిస్తే తెలుస్తుందన్నారు. ప్రతి శుక్రవారం భారతీయ మహిళలు తమ ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రం చేస్తారు. దుమ్ము - ధూళి, చెత్త - చెదారం ఊడ్చి శుభ్రపరుస్తారు. నీటినిల్వలను తొలగించి శుభ్రపరచి మరలా తమ అవసరాలకు నీటిని నిల్వ చేసుకుంటారు. సుమారు పది రోజుల్లో జరిగే దోమల పుట్టుకను వారం వారం జరిగే ఫ్రైడే డ్రైడేతో దోమల గ్రుడ్లు దోమలుగ వృద్ధి చెందక వాటి లార్వా, ప్యూపా దశల్లోనే నశిస్తాయి. దీంతో దోమల వృద్ధి జరగక దోమకాట్లు లేక, దోమల వ్యాధుల వ్యాప్తీ జరగదు. ప్రతి శుక్రవారం మహిళలు నిర్వహించే ఇలాంటి శుభ్రతా కార్యక్రమాలే నేటి ఫ్రైడే - డ్రైడే నిర్వహణలో మనకు కనిపిస్తాయి. అందుకే దోమల వ్యాధులు వాటి జ్వరాలు ఆ ఇంట రావు. ఆసుపత్రికి వెళ్లి అనవసరంగా ఖర్చులు పెట్టే పరిస్థితి ఆ ఇంట్లో ఉండదు. ఉన్న ధనం ఉంటుంది. ఆ ఇల్లు ఆరోగ్యంగా ఉండి సకల సంపదల నిలయమై విరాజిల్లుతుంది. అంతే కాకుండా తమ ఇంటి గడపకు పసుపు కుంకుమ పెట్టడం, ఇంటి తలుపు, ద్వార బంధనాలకు మామిడి ఆకులు పూల తోరణాలు కట్టడం మనం చూస్తూ ఉన్నదే. పసుపు మరియు కుంకుమలలోని టర్మెరిక్ ఔషధ గుణాలు, మామిడి ఆకులలోని వగరు, పూల సువాసనలు అనేక రకాల క్రిమి కీటకాలను ఇంటి



దాపులకు రాకుండా చేస్తాయి. ఆకాలంలో ఇంటి వాకిట వేసే బియ్యపు పిండి ముగ్గులు కూడా చీమలు, క్రిములు, కీటకాలు ఏవీ కూడా గృహంలోనికి రాకుండా వాకిటకు ఆవలనే ఆగేలా చేశాయి. అందుకే ప్రతి శుక్రవారం భారతీయ మహిళలు తమ ఇంట్లో పలు పరిశుభ్రతా కార్య క్రమాలు నిర్వహిస్తారు. ఈవిధంగా చేయడం వలన జబ్బులు రావు, ఉన్న డబ్బులు పోవు. ఆసుపత్రికి వెళ్లి అనవసరంగా ఖర్చులు పెట్టే పరిస్థితి కూడా ఆ ఇంట్లో ఉండదు. ఉన్న ధనం ఉంటుంది. ఆరోగ్యం, సకల సంపదలు ఉండి లక్ష్మీకరమై ఆ ఇల్లు శోభిల్లుతతూ ఉంటుందన్నారు. శుక్రవారం శుభ్రతలు పాటించే ఇంట్లోకి సకల సంపదలకు అధిదేవత అయిన లక్ష్మీదేవి తప్పక అడుగు పెడుతుంది అనే మన భారతీయ మహిళల నమ్మకం నిజమని అందుకే శుక్రవారం - లక్ష్మీవారం అయ్యిందని పేర్కొన్నారు. శుక్రవారాన్ని ప్రతి ఇంటా డ్రైడేగా పాటించాలి అనడంలో ఉన్న ఆరోగ్య సూత్రం భారతీయ మహిళల ఆలోచనలలో కూడా ఉందని నిరూపించ బడిందని,వారి నమ్మకాన్ని నిరూపించేదే ఫ్రైడే - డ్రైడే అని అందుకే "ప్రతీ శుక్రవారం కూడా లక్ష్మీ కరమే" అని పేర్కొంటూ రేణిగుంట లోని బుగ్గ వీధిలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు హెల్త్ సూపర్వైజర్ కామరాజు వారం వారం డ్రైడే ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లోహిత, ఆశాకార్యకర్తలు షంషాద్, రుక్మిణి పాల్గొన్నారు.



# రాఘవ లారెన్స్ 'బుల్లెట్టు బండి' టీజర్ విడుదల

రాఘవా లారెన్స్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'బుల్లెట్టు బండి' ఈ సినిమాకు ఇన్నాసి పాండియన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఈ చిత్రంతో లారెన్స్ సోదరుడు ఎల్విన్ వెండితెరకి పరిచయం అవుతున్నాడు. నేడు వరలక్ష్మి వ్రతం సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసి చిత్రయూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపాడు అక్కినేని నాగ చైతన్య. ఈ సినిమాలో లారెన్స్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకు సామ్ సిఎస్ సంగీతం అందిస్తుండగా.. కథిరేశన్ ఈ చిత్రాన్ని ఫైవ్ స్టార్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. తెలుగులో పాటు తమిళంలో ఈ సినిమా తెరకెక్కుతుండగా.. సునీల్ కూడా ఒక కీలక పాత్రలో నటిస్తున్నారు.




# 'కాంతార' నుంచి కనకవతిని పరిచయం చేసిన మేకర్స్

కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ –1. 2022లో రిలీజై బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 02న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు ప్రకటించారు. హొంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.



# టాలీవుడ్‌లోకి సోనాక్షి సిన్హా.. సుధీర్ బాబు 'జటాధర' టీజర్ రిలీజ్

టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జటాధర' ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్ – అభిషేక్ జైస్వాల్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కళ్యాణ్ కథనందిస్తున్నాడు. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాతో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే మైథాలాజికల్, సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో సోనాక్షి శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. రైన్ అంజలి, శిల్పా శిరోడ్కర్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జీ స్టూడియో సమర్పణలో ఉమేశ్ కె.ఆర్.భన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# కుర్రాళ్ల గుండెల్ని కొల్లగొడుతున్న కొత్త భామ

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. హీరోయిన్ అవుతా అని అస్సలు అనుకోలేదని తెలిపింది శివాని నాగరం. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ప్రస్తుతం ఈ బ్యూటీ లిటిల్ హార్ట్స్ అనే సినిమాలో నటిస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.




# ఆహా ఓటీటీలో సరికొత్త కామెడీ డ్రామా

కేరాఫ్ కంచరపాలెం ఇప్పటికీ ఆడియన్స్ మదిలో నిలిచిన సూపర్ హిట్ చిత్రం. ఈ సినిమాతోపాటు ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య వంటి విభిన్న కంటెంట్ చిత్రాలను నిర్మించి జనాలకు దగ్గరయ్యారు నిర్మాత డాక్టర్ ప్రవీణ. ఇక ఇప్పుడు నిర్మాతగా కాకుండా దర్శకురాలిగా మారి చేసిన కొత్త సినిమా కొత్తపల్లిలో ఒకప్పుడు. రూరల్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో రూపొందించిన ఈచిత్రం జూలై 18న థియేటర్లలో విడుదలై పాజిటివ్ టాక్ అందుకుంది. ఇక ఇప్పుడు ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలోకి రాబోతుంది. ఆగస్ట్ 22 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు ఆహా ఇదివరకే ప్రకటించింది. అయితే "ఆహా గోల్డ్ " సబ్‌స్క్రిప్షన్ ఉంటే 24 గంటల ముందే ఈ సినిమాను చూడొచ్చని తాజాగా ఆహా ఓటీటీ వెల్లడించింది. "కొత్తపల్లి పిలుస్తోంది" అంటూ సోషల్ మీడియాలో కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది.